### వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**దేవరకొండ ఏప్రిల్ 9 ( మహాప్రభ )**

నియోజకవర్గంలోని మల్లేపల్లి మండలంలోని పెండ్లిపాకల పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. రైతులు పండించిన వడ్లకు సరైన ధర లభించేందుకు ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. మధ్యవర్తుల ద్వారా రైతులు నష్టపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకోవడం వల్ల వారికి అధిక లాభం చేకూరుతుందని చెప్పారు. పెండ్లిపాకల మరియు పరిసర గ్రామాల రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. రైతులు తమ పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ గ్రామ సర్పంచులు,ఉపసర్పంచులు పాల్గొన్నారు.

# గాంధారి ఎస్ఐ గా మహేందర్ బాధ్యతల స్వీకరణ



**గాంధారి ఏప్రిల్ 9 (మహాప్రభ)**

గాంధారి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా ఎం. మహేందర్ బాధ్యతలు చేపట్టారు. బీర్కూర్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చిన ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన, ఆంజనేయులు పిట్లంకు బదిలీ అయ్యారు. మహేందర్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

# పైప్‌లైన్ గ్యాస్‌కు వేగం పెంచాలి



**రంగారెడ్డి, ఏప్రిల్ 9:(మహా ప్రభ)**

ఎల్పీజీ గ్యాస్‌కు ప్రత్యామ్నాయంగా పైప్‌లైన్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) వ్యవస్థను వేగంగా అమలు చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో పీఎన్‌జీ అమలుపై చర్చించారు. జిల్లాలో వంటగ్యాస్ వినియోగంలో పీఎన్‌జీకి ప్రాధాన్యం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లు, జాతీయ రహదారులు తదితర ప్రాంతాల్లో పైప్‌లైన్ ఏర్పాటు సమయంలో ఎలాంటి సాంకేతిక లేదా పరిపాలనా అడ్డంకులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు పీఎన్‌జీ వినియోగంపై ఆసక్తి చూపేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, జిల్లాలో పీఎన్‌జీ సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, సివిల్ సప్లయ్ అధికారి వనజాత, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, మిషన్ భగీరథ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సొంతింటి కల సాధ్యం.

-ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**దేవరకొండ ఏప్రిల్ 9 ( మహాప్రభ )**

దేవరకొండ మండలంలోని ముదిగొండ గ్రామంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొని, ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి, ఇంటి యాజమానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ జీవన్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, సర్పంచ్ విజయ లక్ష్మి మల్లేష్, కవిత లచ్చిరాం, మాజీ సర్పంచ్ సత్యం, మీడియా కో ఆర్డినేటర్ నర్ర బాలు, నాయకులు ఉమామహేశ్వర్, కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల అసాధారణ ప్రతిభకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

-'ఎలైట్ వరల్డ్ రికార్డ్'తో
కామారెడ్డికి కీర్తి చాటిన అన్నదమ్ములు



**కామారెడ్డి, ఏప్రిల్ 9:(మహాప్రభ)**

భగవద్గీత పఠనంలో అద్భుత ప్రతిభ కనబరిచిన ఇద్దరు చిన్నారులు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంటూ కామారెడ్డి జిల్లాకు కీర్తి తీసుకొచ్చారు. భిక్నూర్ ఎస్ఐ ఆంజనేయులు కుమారులు కుశాల్ మనోహర్ యాదవ్, కార్తీక్ మనోహర్ యాదవ్‌లు ఆధ్యాత్మిక రంగంలో అరుదైన ప్రతిభతో "ఎలైట్ వరల్డ్ రికార్డ్" సాధించారు. గత రెండేళ్లుగా 'గీతా పరివార్' ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా శిక్షణ పొందిన ఈ చిన్నారులు భగవద్గీతలోని 18 అధ్యాయాల 700 శ్లోకాలను కంఠతా నేర్చుకుని అనర్గళంగా పఠిస్తున్నారు. ఈ ప్రతిభకు గుర్తింపుగా గోల్డ్ మెడల్ సాధించడంతో పాటు "గీతావ్రతి"గా గుర్తింపు పొందారు. బెంగళూరులో జరిగిన "జ్ఞానస్మృతి" కార్యక్రమంలో తమ ప్రతిభను ప్రదర్శించి 'ఎలైట్ వరల్డ్ రికార్డ్' సర్టిఫికేట్ అందుకున్నారు. ఇప్పటికే వీరి ప్రతిభ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. శృంగేరి శారదా పీఠంలో నిర్వహించిన గీతా జ్ఞాన యజ్ఞంలో పాల్గొని జగద్గురువుల ఆశీస్సులు పొందగా, ఇటీవల హర్యానాలోని కురుక్షేత్రలో జరిగిన సహస్ర గీతాపఠన కార్యక్రమంలోనూ ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా యోగా గురువు బాబా రాందేవ్, అయోధ్య రామాలయ ట్రస్ట్‌కు చెందిన గురు గోవింద్ గిరి చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్నారు. ఈ విజయాలపై స్పందించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్, చిన్నారులను జిల్లా పోలీస్ కార్యాలయానికి పిలిపించి అభినందించారు. వారి సమక్షంలో చిన్నారులు గీతా శ్లోకాలను స్పష్టంగా పఠించగా, వాటి అర్థాలను కూడా వివరించడం ఎస్పీని ఆశ్చర్యపరిచింది. చిన్నారుల ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని ప్రశంసించిన ఆయన, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు అందించి ఆశీస్సులు అందజేసిన ఎస్పీ, వారిని సన్మానించిన తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. చిన్న వయసులోనే మంచి మార్గంలో ముందుకు సాగుతున్న ఈ చిన్నారులు భవిష్యత్తులో జిల్లా పేరును దేశవ్యాప్తంగా మరింత ప్రఖ్యాతి గడింపజేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి, భిక్నూర్ ఎస్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే..

-బోయిని విక్రమ్, గంట రాజు, భువనగిరి శంకర్ కుటుంబాల పరామర్శ..
-బాధితులకు మనోధైర్యం నింపిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు...



**మెదక్ జిల్లా -09ఏప్రిల్ (మహాప్రభ )**

మెదక్ పట్టణానికి చెందిన పలువురు ఇటీవల మరణించారు, వారి కుటుంబాలను గురువారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు బోయిని విక్రమ్, మాజీ ఏఎంసీ చైర్మన్ గంట రాజు, అలాగే టీ న్యూస్ విలేకరి భువనగిరి చంద్రశేఖర్ తండ్రి భువనగిరి శంకర్ కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు మనోధైర్యం నింపుతూ, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎం గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు మన్సూర్, శివరామకృష్ణ, మాజీ కౌన్సిలర్ సమీయొద్దీన్, నాయకులు ఆవారి చంద్రశేఖర్, బాలకృష్ణ, బాలరాజు యాదవ్, సిద్ధిరాములు, ఎండి మైసన్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో సిలిండర్ల "బ్లాక్ దందా....!

-సామాన్యుడికి కష్టాలు..వదలకుండా ఓటర్లకు పండగ





**దుబ్బాక ఏప్రిల్ 09 (మహాప్రభ)**

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం పరిధిలో గ్యాస్ సిలిండర్ల అక్రమ దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది, మిరుదొడ్డి , దౌల్తాబాద్ , దుబ్బాక , రాయపోల్ , తొగుట మండలాలలో సామాన్యులకు అందాల్సిన డొమెస్టిక్ (వంట గ్యాస్) సిలిండర్లు దారి మల్లుతున్నాయి, ఒక్కో సిలిండర్ ను రూ. 1300 నుండి రూ. 1500 వరకు విక్రయిస్తూ అక్రమార్కుని సామాన్య ప్రజల జేబులకు పెడుతున్నారు. బుక్ చేస్తే 25 రోజులు నుండి 45 రోజులు పడుతుంది అని గ్యాస్ యజమానులు చెబుతున్నారు కానీ, బ్లాక్ లో కొంటే గంటలో..! సాధారణ వినియోగదారులు గ్యాస్ బుక్ చేసుకుంటే ఏజెన్సీల నుండి 20 నుండి 25 రోజులు వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ అదే గ్యాస్ సిలిండర్ హోటల్లో, చాయి బండ్ల వద్ద మరియు కిరాణా షాపుల్లో మాత్రం విచ్చలవిడిగా కనిపిస్తున్నాయి, కమర్షియల్ సిలిండర్లు వాడాల్సిన చోట, రాయితీపై వచ్చే వంట గ్యాస్ సిలిండర్లను యథేచ్ఛగా వాడుతుండటం కిరణా షాప్ లో అడ్డాగా... కొంతమంది కిరణా షాపుల యజమాన్యాలు ఏకంగా గ్యాస్ సిలిండర్ల విక్రయాన్నే ఒక వ్యాపారం మార్చుకున్నారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో, అక్రమార్కులకు అడ్డా అదుపు లేకుండా పోయింది , నిబంధనల ప్రకారం తనిఖీలు చేయాల్సిన యంత్రాంగం నిద్రమాత్తులో ఉండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించాలి గ్యాస్ కార్యాలయల చుట్టూ తిరుగుతున్న సామాన్యులకు సిలిండర్లు దొరకడం లేదు , ఇప్పటికైనా జిల్లాలో ఉన్న అధికారులు స్పందించి, నియోజకవర్గం వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి సిలిండర్లను బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఈవీఎం గోదాం తనిఖీ చేసిన కలెక్టర్



**కామారెడ్డి, ఏప్రిల్ 9 (మహాప్రభ)**

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను తనిఖీ చేశారు. ప్రతినెల నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా గోదాంను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. గోదాంలో అమర్చిన సీసీ కెమెరాల పనితీరు, డబుల్ లాక్ వ్యవస్థ, అగ్ని ప్రమాద నివారణ పరికరాల స్థితి తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భద్రపరిచిన ఈవీఎంల నిర్వహణ, రికార్డుల నిర్వహణపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. అనంతరం సమీపంలోని వాటర్ ట్యాంక్‌ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో ఎన్‌వీ గిరి, తహసీల్దార్ హిమబిందు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అశోక్ నగర్‌లో హిందూ సమ్మేళన ఉత్సవాల కోలాహలం

- భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన వేడుకలు
-భక్తి నామస్మరణతో వీధుల్లో కాషాయ జెండాల సందడి





**కామారెడ్డి ఏప్రిల్ 9(మహా ప్రభ)**

జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీలో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన ఉత్సవాలు గురువారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. కాలనీ వాసులు కాషాయ జెండాలు పట్టుకుని వీధి వీధి తిరుగుతూ శ్రీ నామ జపం చేస్తూ భక్తి పరవశంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఇందు సమ్మేళన సమితి సభ్యులు మాట్లాడుతూ, శనివారం వాసవి స్కూల్‌లో నిర్వహించనున్న ప్రధాన హిందూ సమ్మేళన కార్యక్రమానికి 15, 16, 17 వార్డుల ప్రజలతో పాటు హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# నూతన ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు కు సన్మానం



**ఆమనగల్లు,ఏప్రిల్ 9(మహా ప్రభ)**

ఆమనగల్లు ఎస్.హెచ్.ఒ గా ఇటీవల బదిలీపై ఆమనగల్లు పోలీస్ స్టేషన్ వచ్చిన వెంకటేశ్వర్లు ను గురువారం మున్సిపాలిటీ పరిధిలోని విఠయిపల్లి పెంట తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శంకర్ నాయక్, యువ నాయకుడు కొమ్ము ప్రసాద్ ల ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్.హెచ్.ఓ ను సన్మానించిన వారిలో యువకులు శ్రీను, జగన్ ఉన్నారు.

